విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
1-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 179

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి?

**ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు.. దద్దరిల్లుతున్న టెహ్రాన్, ఇతర నగరాలు**

- భారీగా క్షిపణులు, బాంబు దాడులు
- ఖమేనీ తదితరులే లక్ష్యంగా వేట
- పలువురు కీలక కమాండర్ల మృతి!
- స్కూలుపై దాడి, 85 మంది బలి
- మృతులు 200, క్షతగాత్రులు 700
- భారీగా ప్రతిదాడులకు దిగిన ఇరాన్
- ఇజ్రాయెల్‌పై క్షిపణులు, డ్రోన్ల వర్షం
- అమెరికా గల్ఫ్ స్థావరాలపై దాడులు
- బహ్రెయిన్, యూఏఈ, ఖతర్, సౌదీ సహా ఆరేడు దేశాల్లో పేలుళ్లు



దుబాయ్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించారని ప్రకటించారు. ఆయన ఖమేనీను "చరిత్రలో అత్యంత దుష్టులలో ఒకరు" అని పేర్కొన్నారు. ఇది "ఇరాన్ ప్రజలకు మాత్రమే కాదు అమెరికన్లకు, ప్రపంచంలోని అనేక దేశాల ప్రజలకు న్యాయం" జరిగిందని అన్నారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా శనివారంనాడు చేపట్టిన దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నాసిర్జాదే మృతి చెందినట్టు తెలుస్తోంది.

2లో



## వేట్లపాలెం ఘటనలో భారీ విస్ఫోటనం..

**23 మంది సజీవ దహనం..**

**9 మందికి తీవ్ర గాయాలు**

- ఆ సమయంలో మందు గుండు తయారీలో 30--40 మంది వరకు కూలీల నిమగ్నం
- చెవులు చిల్లులు పడేలా ఏకధాటిగా రెండు గంటలపాటు పేలుళ్లు
- 20--30 అడుగుల ఎత్తున ఎగిరిపడ్డ తలలు.. కాళ్లు.. చేతులు.. మొండేలు
- ఘటనా స్థలిని పరిశీలించిన సిఎం చంద్రబాబు.. మృతుల కుటుంబాలకు 20లక్షల చొప్పున సాయం
- క్షతగాత్రులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో పూర్తి చికిత్స.. బాణాసంచా తయారీ కేంద్రాల్లో పక్కాగా నిబంధనలు
- పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం



**కాకినాడ,ప్రభాత సూర్య :** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 21కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు.

2లో

## భగభగలు.. వడగాలులు

ఈ వేసవిలో అత్యధిక వేడిమి రోజులే ఉండే చాన్స్

ఏప్రిల్ మొదటి వారం నుంచే 40 డిగ్రీలు

దాటనున్న గరిష్ట ఉష్ణోగ్రతలు... మే నెలలో గరిష్టంగా

44 నుంచి 46 డిగ్రీ సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు

హైదరాబాద్: వేసవి భగభగలు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుతం సాధారణ స్థితిలో నమోదు కావాల్సిన

2లో

## పేలుడు ఘటన తరవాత యజమాని పరార్

## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం

44మందికి 5 లక్షల చొప్పున సాయం అందచేత

సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు

ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్



**హైదరాబాద్,ప్రభాత సూర్య :** మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు.

## భూదాన్ భూములు వ్యవహారంలో సంయమనం పాటించండి

అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా కలెక్టర్‌కు ఆదేశం

పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

హైదరాబాద్: ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల వ్యవహారంలో

2లో

## రేవంత్ రెడ్డి నిర్ణయంపై హరీశ్ రావు ప్రశంసలు

**శారదాపీఠంకు కేటాయించిన భూములు పీఠానికే చెందేలా సీఎం ఆదేశాలు**

**ముఖ్యమంత్రి ఆదేశాలు శుభపరిణామమన్న ముఖ్యమంత్రి**

**రేవంత్ రెడ్డికి అమ్మారు ఇప్పటికైనా సరైన బుద్ధి ప్రసాదించారన్న హరీశ్ రావు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక నిర్ణయంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హర్షం వ్యక్తం

## అది ముస్లిం లీగ్‌మావోయిస్టు కాంగ్రెస్

- కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం
- రాజస్తాన్‌లో అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభం
- హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌కు శ్రీకారం


2లో

## రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర

ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ

తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర



# రేవంత్ రెడ్డి నిర్ణయంపై హరీశ్ రావు ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కోకాపేటలోని శారదాపీఠంకు కేటాయించిన భూములను తిరిగి పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడంపై హరీశ్ రావు స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలు శుభపరిణామమని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.కోకాపేటలో శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేయడం రాజ శ్యామలాదేవి అమ్మవారి కృపతో జరిగిన ధర్మ విజయమని, ఇది భక్తుల విజయమని పేర్కొన్నారు. ఆ అమ్మవారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరైన బుద్ధి ప్రసాదించారని అన్నారు.అదే సమయంలో, ఎలాంటి స్పష్టమైన ప్రజాప్రయోజన ప్రతిపాదిక లేకుండా పర్యావరణ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తూ నామినేషన్ పద్ధతిలో మీ అల్లుడి అనుయాయులకి హెచ్ఎండీఏ ద్వారా కేటాయించిన 17 ఎకరాల భూమి సంగతి ఏమిటని హరీశ్ రావు ముఖ్యమంత్రిని నిలదీశారు. ఆ భూమిలో కొనసాగుతున్న క్రషర్ యూనిట్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రయోజనాలకు వ్యతిరేకంగా తీసుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.

# వేట్లపాలెం ఘటనలో 23 మంది సజీవ దహనం..

(మొదటి పేజీ తరువాయి)

పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.సిఎం వెంట హోంమంత్రి అనిత, బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉన్నారు.

# ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి?

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా--ఇజ్రాయెల్ సంయుక్త ఆపరేషన్‌లో ఖమేనీ నివాస సముదాయంపై 30 బాంబులు వేశారని ఇజ్రాయెల్ ఛానల్ 12 నివేదిక తెలిపింది. ఇజ్రాయెల్ ప్రధాని నెటాన్యాహు కూడా ఖమేనీ మరణించి ఉండవచ్చన్న సంకేతాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. అయితే, ఇరాన్ విదేశాంగ మంత్రి చీదీజ చీవఘంతో మాట్లాడుతూ, "ఖమేనీ బతికే ఉన్నారు, నాకు తెలిసినంతవరకు అందరు ఉన్నతాధికారులు సురక్షితంగానే ఉన్నారు" అని తెలిపారు. దీదీజకి ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బకాయి మాట్లాడుతూ, "ఏదైనా ధృవీకరించే స్థితిలో లేను, కానీ దేశం మొత్తం జాతీయ సమగ్రతను కాపాడడంపై దృష్టి పెట్టింది" అని అన్నారు. అమెరికా అన్నంత పనీ చేసింది. పశ్చిమాసియాను మరోసారి రణరంగంగా మార్చింది. మిత్ర దేశం ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై శనివారం భారీ స్థాయిలో దాడులకు దిగింది. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'పేరిట అమెరికా, 'ఆపరేషన్ రోరింగ్ లయన్'పేరుతో ఇజ్రాయెల్ రణన్నినాదం చేశాయి. శనివారం ఉదయం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తో పాటు పలు ప్రాంతాలపై క్షిపణులు, బాంబు దాడులతో విరుచుకుపడ్డాయి. ముఖ్యంగా ఉత్తర టెహ్రాన్‌లో 30కి పైగా ప్రాంతాలపై ఒకేసారి దాడులకు దిగాయి. ఇరాన్ నాయకత్వాన్నే లక్ష్యం చేసుకున్నట్టు ఇరు దేశాలూ ప్రకటించాయి. సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ (86), అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో పాటు ఇతర అగ్ర నేతలే లక్ష్యంగా దాడులు కొనసాగాయి. తొలి పేలుళ్లు ఖమేనీ, పెజెష్కియాన్ నివాసాలు, కార్యాలయాల సమీపంలోనే చోటుచేసుకున్నాయి. అప్పటికే ఖమేనీ, పెజెష్కియాన్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించినట్టు ఇరాన్ వర్గాలు పేర్కొన్నా, పలువురు ఇరాన్ కీలక సైనిక కమాండర్లు, నేతలు దాడుల్లో మరణించినట్టు చెబుతున్నారు. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ ప్రధాన కార్యాలయ భవనంపై జరిగిన భారీ క్షిపణి దాడులు ఈ వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. టెహ్రాన్‌తో పాటు ఇరాన్‌వ్యాప్తంగా పలు నగరాలు పేలుళ్లతో దద్దరిల్లిపోతున్నాయి. టెహ్రాన్‌లో ఎక్కడ చూసినా దట్టమైన పొగ వెలువడుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడికి దిగడం 8 నెలల్లో ఇది రెండోసారి.

# భూదాన్ భూములు వ్యవహారంలో సంయమనం పాటించండి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గూడు ఇచ్చే బాధ్యత నాది. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది. కొందరు కబ్జాదారుల చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

### కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర

### ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ

### తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనున్నది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండనున్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం.వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోటి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం. కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రపంచంలో ముందస్తుగా నివారించగలిగే ఏకైక క్యాన్సర్ ఇదే. ఈ క్యాన్సర్ 99.7శాతం మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది.

# పేలుడు ఘటన తరవాత యజమాని పరార్

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీచైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# భగభగలు.. వడగాలులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: వేసవి భగభగలు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుతం సాధారణ స్థితిలో నమోదు కావాల్సిన ఉష్ణోగ్రతలు ఒకట్రెండు డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా నమోదవుతుండగా రానురాను తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మార్చి నుంచి మే మధ్య కాలాన్ని వేసవి సీజన్‌గా పరిగణిస్తాం. ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారం నుంచే ప్రారంభమయ్యాయి. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో సాధారణం, అంతకంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో మాత్రం సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది వేసవి సీజన్‌లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. గతేడాది నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్యనున్న చలికాలంలో ఉష్ణోగ్రతలు భారీగా పతనం కావడం, ఎక్కువ రోజులు అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం, దీనికితోడు చలి తీవ్రత కూడా అధికంగా ఉండగా ఈ ఏడాది వేసవిలో ఇదే తరహాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం, వేడితో కూడుకున్న రోజులు ఎక్కువగా ఉండే అవకాశాలున్నట్లు నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు ప్రస్తుతం సాధారణ స్థితిలోనే ఉన్నాయి. రానున్న మూడు రోజులు సాధారణ ఉష్ణోగ్రతలే నమోదవుతాయని వాతావరణ శాఖ చెబుతోంది.

# అది ముస్లిం లీగ్‌మావోయిస్టు కాంగ్రెస్

జైపూర్/సనంద్: విపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పేసి నిరసన తెలపడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాల ఎదుట మనదేశాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి ఏ ఒక్క అవకాశాన్ని కూడా కాంగ్రెస్ వదులుకోవడం లేదని మండిపడ్డారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సీ) నేడు ముస్లింలీగ్‌మావోయిస్టు కాంగ్రెస్(ఎంఎంసీ)గా మారిందంటూ ధ్వజమెత్తారు. ముస్లిం లీగ్ వల్ల భారతదేశం ముక్కలైందని చెప్పారు. నేడు కాంగ్రెస్ కూడా అదే తరహాలో వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. మావోయిస్టుల దారిలోనే నడుస్తూ దేశంపై దాడి చేస్తోందని విమర్శించారు. ప్రధాని మోదీ శనివారం రాజస్తాన్‌లోని అజ్మీర్‌లో పర్యటించారు. రూ.16,600 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. దేశవ్యాప్తంగా జరిగే హ్యూమన్ ప్యాపిలో మా వైరస్(హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగించారు. ప్రపంచ దేశాలు మన దేశం గురించి గొప్పగా మాట్లాడినప్పుడు ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో ఉప్పొంగిపోతుందని అన్నారు. కానీ, కాంగ్రెస్ మాత్రం విదేశీయుల ఎదుట భారతదేశాన్ని కించపర్చడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. ఆ పార్టీ ఎన్నికల్లో వరుసగా ఓడిపోతూనే ఉందన్నారు.




అది తట్టుకోలేక దేశ ప్రతిష్టను దెబ్బతీస్తూ ప్రతీకా రం తీర్చుకుంటోందని దుయ్యబట్టారు. దేశాన్ని కించపర్చడం, సైనిక దళాలను బలహీనపర్చడం కాంగ్రెస్‌కు అలవాటేనని పేర్కొన్నారు. రాజస్తాన్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అవినీతి, పేపర్ లీక్ వార్తలు నిత్యం వచ్చేవని గుర్తుచేశారు.

# విద్యార్థులు సృజనాత్మకతతో శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## ట్రినిటీలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం ..మండల విద్యాధికారి ఈ. గురువారావు





**చౌటుప్పల్.ఫిబ్రవరి 28. ప్రభాత సూర్య :** విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్ పై ఆసక్తిని పెంచుకొని సృజనాత్మకతతో కొత్త ఆవిష్కరణలు చేస్తూ భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని మండల విద్యాధికారి ఈ గురువారావు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను చైర్మన్ కేవీబీ కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధి కారి ఈ గురువారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని డాక్టర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు తయారుచేసి ప్రదర్శనశాలలో ఉంచిన సైన్స్ పరికరాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఈ గురువారావు మాట్లాడుతూ... ప్రపంచ అత్యుత్తమ పురస్కారమైన నోబుల్ బహుమతిని 1930లో గ్రహించిన సర్ సి.వి.రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ 1928 ఫిబ్రవరి 28న ఆవిష్కరించిన దానికి గాను మనదేశంలో జాతీయ సైన్స్ దినముగా నేడు జరుపుకుంటున్నామని విద్యార్థు లకు తెలిపారు . బాలబాలికలు ఏ.ఐ పరిజ్ఞానంతో విద్యార్థులు తయారు చేసిన పరికరాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. భారతీయ వ్యవసాయ పొలాలలో అతి తక్కువ ఖర్చుతో ప్రకృతికి అనుకూలంగా మలుచుకొని ఫోన్లో నిక్షిప్తమైన యాప్ తో భూసారవంతము, అవసరమైన ఖనిజాలు, పోషకాలు ఏసమయానికి ఏవి అవసరమో కనుగొంటూ వాటిని అమర్చిన పరికరాలతో సమయానుకూలంగా ఎలా వాడాలో విద్యార్థులు తెలియజేశారు. అలాగే రోడ్ సేఫ్టీ లో ఏఐ పరిజ్ఞానంతో వాహన చోదకులు లేకుండానే వాహనాలను నిక్షిప్తపరిచిన గమ్యస్థానానికి చేరుకోవడం, రెండు రోబోలతో ఫుట్ బాల్ ఆడుకోవడం,హైవే పై ప్రయాణిస్తున్న వాహనాల స్పీడ్ సేఫ్టీ, ప్రికాషన్స్ లో భాగంగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, వాటిని గుర్తించి హెచ్చరించడం లాంటి పరికరాలను ఐఐటీ విద్యార్థులతో పోటీపడి తయారు చేయడాన్ని చూసి ఆశ్చర్య పోయారు.ఈ ప్రదర్శనలో సైన్స్ కి సంబంధించిన వివిధ ఎక్స్పరిమెంట్లో ,చంద్రయాన్ లాంటి అంతరిక్ష ప్రయోగ పరికరాల ప్రదర్శన అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,పాఠశాల చైర్మన్ కె వి బి కృష్ణరావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల, ఉపాధ్యాయులు మాలిక్ ,సంధ్యారాణి, శ్రీ వాణి ,నీరజ ,లక్ష్మీ ప్రియ, మౌనిక, ప్రత్యూష ఏఐ బోధకురాలు నందిని, లక్ష్మణ్,అరుణ్ పాల్గొన్నారు.



## చలో కరీంనగర్ తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సదస్సును విజయవంతం చేద్దాం

**వలిగొండ, ఫిబ్రవరి 28(ప్రభాత సూర్య):** వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్ పిలుపుమేరకు మార్చి 1వ తేది ఆదివారం నిర్వహించే కృతజ్ఞత సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను హామీలను అమలుపరిచేందుకు ప్రభుత్వం ఒక కమిటీని వేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతగా కృతజ్ఞత సభను ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సభకు 33 జిల్లాల తెలంగాణ ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి కార్యదర్శి కదిరేని స్వామి జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ మల్లశీ వెంకటేశం కొండూరు శ్రీరాములు కన్నెకంటి శ్రీనివాసచారి పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి టేకులసోమారం విద్యార్థి ఎంపిక

**వలిగొండ ఫిబ్రవరి 28( ప్రభాత సూర్య ):** కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో ఇచ్చే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ ఉపకార వేతనానికి టేకులసోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని దంతూరి హరిణి ఎంపికయ్యారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.కనకదుర్గ శనివారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు.ఈ నేషనల్ స్కాలర్షిప్ ఎంపిక కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో దంతూరి హరిణి చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి స్కాలర్షిప్ ఎంపికయ్యారు.ఈ స్కాలర్షిప్ తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 12,000 ఉపకార వేతనం అందుకుంటారు.జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థినినీ ఎంపిక పట్ల గ్రామ సర్పంచ్ పడమటి మమత నరేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చేగూరి పద్మమ్మ , గ్రామ పెద్దలు, మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.







## గంధ్రవాణి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన.. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి –

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి మండలం (పీబ్రవరి 28)ప్రతినిధి :** మాడుగులపల్లి మండలం గంధ్రవాణిగూడెం గ్రామంలో నూతనగా నిర్మించిన పలు ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి –. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లబ్ధి దారుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేసారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్టం ఏర్పాటైన పదేళ్ళ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదల సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరుతుంది అని అన్నారు.పేదల కోసం ఏనో సంక్షేమ పథకాలు తెచిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు , గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## దాచారం టు కనేకల్ మీదుగా నడుమనూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని నల్గొండ ఆర్టీసీ డిపో మేనేజర్ కు 6 గ్రామాల సర్పంచుల వినతి పత్రం

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి మండలం (ఫిబ్రవరి 28) ప్రతినిధి :** నల్గొండ నుండి వయా కన్నెకల్ నిడమానూర్ కు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ డిపో మేనేజర్ నల్గొండ గారికి వినతి పత్రం అందిస్తున్న కన్నెకల్ సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్ గారకుంటపాలెం సర్పంచ్ కృపాకర్ గోపాలపురం సర్పంచ్ నాగరాజు కేశవపురం సర్పంచ్ సరిత ధర్మపురం సర్పంచ్ దశరద దాచారం సర్పంచ్ జానయ్య గంటేకంప మనోజ్ కేశవాపురం సర్పంచ్ సరిత మాట్లాడుతూ గత కొంతకాలంగా బస్సు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని స్కూల్ విద్యార్థులకు కాలేజీ విద్యార్థులకు ముసలివారికి ఎంతో ఇబ్బందికరంగా ఉందని బస్సు సౌకర్యం లేక నానా తంటలు పడుతున్నారని వీలైనంత తొందరగా బస్సు సౌకర్యం కల్పించాలని నల్గొండ డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంటె పంగ మనోజ్ తదితరులు పాల్గొన్నారు


గ్రా॥ కన్నెకల్, మం॥ మాడ్గులపల్లి, జిల్లా నల్లగొండ, తెలంగాణ.
శ్రీ సర్నాల నాగరాజు యాదవ్
సర్పంచ్
Cell: 9573092132
Date :

శ్రీయుత గౌరవయులు డిపో మేనేజర్ గారికి,
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఆర్టిసి)
నల్లగొండ డిపో, నల్లగొండ జిల్లా
తెలంగాణ రాష్ట్రము.

విషయము: నల్లగొండ నుండి నిడమనూరు వరకు కన్నెకల్ మీదుగా క్రమమైన బస్ సేవలు ఏర్పాటు చేయుట గురించి అభ్యర్థన.
సందర్భం: తేది:27.02.2026న గ్రామ పంచాయతి, కన్నెకల్ సమావేశంలో ఆమోదించబడిన తీర్మానం.

ఆర్యా!
వినమ్రపూర్వకంగా తెలియజేయునది ఏమనగా! తేది:27.02.2026న గ్రామ పంచాయతి, కన్నెకల్ సాధారణ సమావేశంలో నల్లగొండ నుండి నిడమనూర్ వరకు కన్నెకల్ మీదుగా క్రమమైన బస్ సేవలు ఏర్పాటు చేయవలసిందిగా ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించబడినది.
కన్నెకల్ గ్రామంతోపాటు మార్గమధ్య గ్రామాల ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, రోజువారీ కూలీలు, ఉద్యోగులు, వృద్ధులు మరియు వైద్య అవసరాల కోసం నల్లగొండ మరియు నిడమనూర్‌కు ప్రయాణించేందుకు ప్రయాణించవలసిన ప్రజలు, క్రమమైన బస్ సదుపాయం లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణ సౌకర్యం లేకపోవడం వల్ల విద్య, ఉపాధి, వైద్యం వంటి అత్యవసర అవసరాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి.
ఈ ప్రజా ఇబ్బందులను దృష్టిలోవుంచుకొని నల్లగొండ –నిడమనూర్ మార్గంలో కన్నెకల్ మీదుగా ఉదయం ఒకసారి మరియు సాయంత్రం ఒకసారి బస్ సేవను ఏర్పాటు చేయవలసిందిగా గ్రామ పంచాయతీ తీర్మానించనబడినది.
అందువల్ల ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలోవుంచుకొని పై అభ్యర్థనను సానుకూలంగా పరిగణించి, తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా వినమ్రంగా కోరుచున్నాము.
గ్రామ పంచాయతీ, కన్నెకల్ ద్వారా ఆమోదించబడిన తీర్మానం ప్రతిని మీ పరిశీలనార్థం మరియు అవసరమైన చర్యల నిమిత్తం ఈ లేఖకు జతచేయబడినది.
ధన్యవాదములు.
విశ్వాసపూర్వకంగా
శ్రీ సర్నాల నాగరాజు యాదవ్
సర్పంచ్
గ్రామ పంచాయతి - కన్నెకల్,
మండలం మాడ్గులపల్లి, జి॥ నల్లగొండ
G. Mounika
R. Sivakumar 9885819587
9989140446
9493724982
Prashanthi 9398081171
9912641718
9949597817

## దాతృత్వం చాటుకున్న ఫోటో,వీడియో గ్రాఫర్స్

### ఫోటో,వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘంచే ఆర్థిక సాయం అందజేత



**చౌటుప్పల్, ఫిబ్రవరి 28, ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం, తంగడపల్లి గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇటుకమల్ల మహేందర్ గత కొద్దిరోజుల నుండి రెండు కిడ్నీలు పాడై అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఇట్టి విషయం తెలుసుకున్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సభ్యులు శనివారం వారి ఇంటికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. చౌటుప్పల్ మండల కమిటీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం తరపున 39,501 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇటుక మల్ల మహేందర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి, జిల్లా గౌరవ సలహాదారులు విశ్వనాథ్ చంద్రశేఖర్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు తోర్పునూరి సాయిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి, కోశాధికారి వనం రుషి, సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, చింతల గణేష్, కందగట్ల కృష్ణ, కత్తుల ప్రవీణ్,ఎర్ర శివ,నాని,సతీష్,దోర్నాల వాసుదేవ్,దొనకొండ అనిల్ పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలు పరిష్కరించాలి

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇలాకాలో రోగులకు మందుల కొరత

### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 28:** సంగారెడ్డి జిల్లా కేంద్రలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను కోరారు.నేడు సంగారెడ్డిలో జరిగిన సిపిఎం సమావేశంలో మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇలాకాలో రోగులకు మందుల కొరత ఉండటం సిగ్గుచేటని అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చే రోగులు మందుల కొరత తో ఇబ్బందులు పడుతున్నారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు హాస్పిటల్ లో సరిపడ మందులు ఇవ్వకుండా బయటకు మందులు వ్రాయటం ఏమిటని ప్రశ్నించారు. క్రిటికల్ కేర్ యూనిట్ లో నుండి మందులకు బయటకు వ్రాస్తున్నా అధికారులు స్పందించటం లేదన్నారు.పేషంట్ లకు బెడ్ షీట్స్ సరిగా ఇవ్వటం లేదని అన్నారు. ఎక్స్ రే మిషన్ కూడా వెంటనే బాగు చేయించాలని అన్నారూ. రోగులకు సరిపడ పేషెంట్ కేర్, సిబ్బంది లేక రోగుల బంధువులే అనేక సేవలు చేసుకుంటున్నారని అన్నారు. సమస్యలు పరిష్కారం కాకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు నర్సిములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## మాదాపూర్ పోలీసులకు ఆరోగ్య పరీక్షా శిబిరం...

మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించారు. డా. నవీన్ రెడ్డి మరియు వారి వైద్య బృందం చేపట్టిన ఈ శిబిరంలో రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, షుగర్ పరీక్ష, రక్తపోటు పరీక్ష, క్రియాటిన్ పరీక్షలు నిర్వహించారు. అదనంగా ఆరోగ్య సంరక్షణ, వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించి కిడ్నీ ఆరోగ్యానికి సంబంధించిన క్రియాటినిన్, సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించారు. సిబ్బంది తగినంత నీరు తరచుగా తాగాలని, ఉప్పు వినియోగాన్ని తగ్గించాలని, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలని సూచించారు. అలాగే నియమిత వ్యాయామం, సమతుల ఆహారం, సరైన ఆహార నియంత్రణ పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.




## కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ కు ఘన సన్మానం

**చౌటుప్పల్,ఫిబ్రవరి 28, ప్రభాత సూర్య::** చౌటుప్పల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం 14వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి, జిల్లా సలహాదారులు విశ్వనాథ్ చంద్రశేఖర్, చౌటుప్పల్ మండల అధ్యక్షుడు తోర్పునూరు సాయిలు గౌడ్, సహాయ కార్యదర్శి రోషనారీ రాఘవేంద్ర గౌడ్, చింతల గణేష్, కందగట్ల కృష్ణ, దోర్నాల వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 28:-( ప్రభాత సూర్య):** మాడుగులపల్లి మండలం గంద్రవాణిగూడెం గ్రామంలో నూతన నిర్మించిన పలు ఇందిరమ్మ ఇళ్లను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ శనివారం ప్రారంభించారు. లబ్ధి దారుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన పదేళ్ళ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదల సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు , గ్రామ కార్యదర్శి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ పథకం పొందాలంటే ఫార్మర్స్ రిజిష్ట్రేషన్ చేసుకోవాలి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 28:-( ప్రభాత సూర్య):** పీఎం కిసాన్ పథకం కింద రైతు నమోదు (ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ ) చేయించుకోవడం తప్పనిసరని మిర్యాలగూడ వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ డి. సైదానాయక్ అన్నారు. ఇప్పటివరకు నమోదు చేయించుకోని రైతులు వెంటనే వారి పరిధిలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఇఓ) సంప్రదించి లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాలలో రైతు నమోదు చేయించుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.నమోదు చేయించుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో పొందగలుగుతారన్నారు.

## కరెంటు మీటర్ రీడర్లకు విద్యుత్ యజమాన్యం 30 రోజుల పని దినం కల్పించాలి



**మిర్యాలగూడ ఫిబ్రవరి 28:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ మీటర్ రీడర్స్ పీస్ వర్కర్స్ యూనియన్ కార్మికుల సమస్యల గురించి విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్, రాష్ట్ర నాయకులకు వారి సమస్యల గురించి వినతిపత్రం సమర్పించారు. విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో మీటర్ రీడర్స్ గా గత 15 సంవత్సరాల నుండి విద్యుత్ శాఖలో మీటర్ రీడింగ్ తీసుకుంటూ లైన్మెన్ ల కింద పనులు చేసుకుంటూ ప్రాణాలు పణంగా పెట్టి స్తంభాలు ఎక్కి పూర్తి బాధ్యతతో పనులు చేస్తున్నారు. విద్యుత్తు యజమాన్యం గుర్తించి మీటర్ రీడింగ్ తోపాటు మిగతా 15 రోజులు 30 రోజులు పని దినాలు కల్పించాలనే వారి కోరిక న్యాయమైనదని మీటర్ రీడర్స్ వారు ఈ నెల 2 నుండి విద్యుత్ మీటర్ల రీడింగ్ లు తీయడం బందు చేస్తూ హైదరాబాదులో ధర్నా చౌక్ దగ్గర ధర్నాకు పాల్పడుతున్న కార్మికులకు వెంటనే విద్యుత్ శాఖ యజమాన్యం వెంటనే మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులను పిలిపించి వారికి సంబంధించిన న్యాయపర విధులను అప్పగించాలని విద్యుత్ బిసి సంక్షేమ సంఘం కోరారు. విద్యుత్ బిసి సంఘ నాయకులు కోచం మారయ్య, కోటేశ్వరరావు, విద్యుత్ శాఖ మీటర్ రీడర్స్ యూనియన్స్ నాయకులు మునీర్, శ్రీకాంత్, సైదా, అజయ్ నాయక్, మన్సుర్ అలి, కోటేష్, నాగార్జున, కరుణాకర్రెడ్డి, శ్రీను, వినోద్ కుమార్, రాము, మహేష్, నాగరాజు, ప్రశాంతు, శశిధర్, మేషనాయక్, మల్లేష్, కొంపెల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో రోడ్ ప్రమాదాలు జరగకుండా అరికట్టాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 28:** సంగారెడ్డి నుండి పటాన్చెరు వరకు వరుసగా జరుగుతున్న రోడ్ ప్రమాదాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. నేడు ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతి రోజు సంగారెడ్డి నుండి పటాన్చెరు వరకు వరుసగా ప్రమాదాలు జరిగి మనుషుల ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం అధికారులు, నేషనల్ హైవే అధికారులు పట్టించు కోవటం లేదని విమర్శించారు. ప్రతి నిత్యం భారీగా ట్రాఫిక్ జాం అయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు స్పందించటం లేదని విమర్శించారు. జిల్లా మంత్రి, కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.

# నస్తీపూర్ లో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

### తహసిల్దార్ ఆధ్వర్యంలో దళితులతో ఆలయ ప్రవేశం



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి28:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామంలో శనివారం సర్పంచి ప్రమీల సాయిలు అధ్యక్షతన అంగన్వాడీ కేంద్రంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు హత్నూర తహసిల్దార్ పర్వీన్ షేక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గుడిలోకి దళితులను రానివ్వడంలేదని ఒక యువకుడు అన్నమాటకు వెంటనే తహసీల్దార్ స్పందించి వారిని ఆలయ ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా దళితుల పేరుమీద అర్చకులు మాణిక్ శర్మ చేత అర్చన చేయించి కొబ్బరి కాయలు కొట్టించారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో కుల వివక్ష లేకుండా అందరూ కలిసి మెలసి ఉండాలన్నారు.బాల్యవివాహాలు చేయరాదని,18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఆడపిల్లలకు వివాహాలు జరపాలని సూచించారు.గ్రామంలో మహిళా సంఘం చేసే ఆడపిల్ల పుడితే ఊరంతా పండుగ,మద్యపాన నిషేధం చేయడం,వయోజన విద్యా లాంటి కార్యక్రమాలు చేపట్టడాన్ని తహసిల్దార్ పర్వీన్ షేక్ అభినందించారు.అదేవిధంగా గ్రామంలో కల్తీ కల్లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మూఢనమ్మకాల పై జనవిజ్ఞాన వేదిక ద్వారా అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ప్రమీల సాయిలు,ఉప సర్పంచి మహేందర్,వార్డు సభ్యులు ఎల్లమ్మ, మమత,దశరథ,కళ్యాణ్ రాజ్, రేణ,ఆర్ ఐ, జి పి ఓ,రక్షణ శాఖ రమేష్,విడిసి చైర్మెన్ మహిపాల్ రెడ్డి,,ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు,,వి వో ఏ నాగమణి, వరిగుంతం శంకర్,మాణిక్య రెడ్డి,మధు ,గ్రామప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మెకానికల్ బాజా సే ఇండియా 2026 3వ రోజు స్టాటిక్, సబ్జెక్టు ప్యానల్ డిస్కషన్స్



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి 28:** మెదక్ జిల్లా నర్సాపూర్ పరిసర ప్రాంతంలోని బి వి రాజు కళాశాల నర్సాపూర్లో మెకానికల్ బాజా సే ఇండియా 2026 మూడోవ రోజు వివిధ విభాగాల్లో పోటీ పరీక్షలు ఉత్కంఠభరితంగా కొనసాగాయని ఎం బాజా సే ఇండియా కన్వీనర్ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు కళాశాల యాజమాన్యం తెలియజేశారు.మూడోవ రోజు ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను,టెక్నికల్ ఇన్స్పెక్షన్, బ్రేక్ టెస్ట్ ప్రక్రియలతో సాగింది. వాహనాలు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్నదాన్ని కఠినంగా పరిశీలించారు. డైనమిక్ ఈవెంట్స్లో యాక్సిలరేషన్, స్లెడ్ పుల్, మాన్యువరబిలిటీ మరియు స్పెషాలిటీ ఈవెంట్స్ ప్రధానంగా సాగాయి.ఈ రోజు సాయంత్రం సమయానికి 42 వాహనాలు టెక్నికల్ ఇన్స్పెక్షన్ను విజయవంతంగా పూర్తి చేయగా, 35 వాహనాలు బ్రేక్ టెస్ట్లో ఉత్తీర్ణులై డైనమిక్ రౌండ్స్కు అర్హత సాధించాయి. ఈ పోటీల్లో భద్రతా పరీక్షలు పోటీ నాణ్యతను మరియు విశ్వసనీయతను నిర్ధారించే కీలక పరీక్షలన్నీ నిర్వహించటం జరిగింది. రేపటి ఫైనల్ రేసింగ్ కోసం బగ్గీలు అన్ని సిద్ధమైనాయి.బాజా సే ఇండియా 2026 సహ-కన్వీనర్ లలితా పాత్ర మాట్లాడుతూ, ఈ టెక్నికల్ డైనమిక్ ఈవెంట్స్ ద్వారా బగ్గీల ఫిట్నెస్ సమర్థం విద్యార్థుల సాంకేతియా నూతన ఆవిష్కణలకు ఆలోచనలకు ప్రతిభకు నిదర్శనంగా ఈ పోటీలు నిర్వహించాబడుతున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబె, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహా దారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యంబాజా సే ఇండియా పోటీలు సజావుగా సాగేందుకు బివి రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం మరియు మేనేజర్, బి బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టిఎల్ఎన్ సురేష్ నిరంతరం కృషి చేస్తున్నారు.



## టీజీ మోడల్ స్కూల్లో నేషనల్ సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి




**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో టీజీ మోడల్ స్కూల్లో నేషనల్ సైన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణపూర్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా అన్నారు. టీజీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం సర్పంచ్ ని , పాలకవర్గ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మందు గుల బాలకృష్ణ, సుర పెల్లి వెంకటేష్, కట్ల వనజ భాస్కరాచారి, చిలువేరు రమాదేవి శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, మహమ్మద్ హాలీమా యూసుఫ్ ఖాన్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు గౌడ్, ఈసం శివకుమార్, బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ ఉపవాస దీక్ష నమాజ్ లో పాల్గొన్న : ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ ఫిబ్రవరి 28:-( ప్రభాత సూర్య) :** పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ప్రారంభమైన రెండవ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని ఆరాఫత్ (చిన్న) మస్జీద్లో మైనారిటీలతో కలిసి శుక్రవారం రాత్రి తరావిహ్ నమాజ్ పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముస్లింలందరికీ పవిత్ర రంజాన్ మాస ఉపవాస శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఉపవాస దీక్షలను విజయవంతగా పూర్తి చేసుకొ ని అల్లా ఆశీస్సులు పొందాలన్నారు. మైనారిటీలకు రాజకీయంగా సముచిత స్థానం కలిగిస్తాని వారికి అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలు , అయూబ్, దేశిది శేఖర్ రెడ్డి, జానీ, అజార్, సికిందర్ ఇతర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు..

## వెల్మకన్నె గ్రామంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం



**గట్టుపల్ ప్రభాత సూర్య ఫిబ్రవరి 28:** గట్టుపల్ మండలం వెల్మకన్నె గ్రామ సర్పంచ్ రావుల స్వప్న రమేష్.ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించబడింది. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్.ద్వారా, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలోని 12 మందికి ఉచితంగా కంటి చూపు అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పేదల ఆరోగ్యం పట్ల ఫౌండేషన్ చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు, వార్డు మెంబర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## కొండ్రపోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్

**మిర్యాలగూడ , ఫిబ్రవరి 28:-( ప్రభాత సూర్య):** దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో నూతన నిర్మించిన లబ్ధిదారులు ఉమా వీరయ్య దంపతుల ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లు లబ్ధి దారుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలోనే నిరుపేదలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా ప్రభుత్వంగా ప్రజల ఆశీర్వాదాలు పొందుతుందన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ పగిడి రాధ రామలింగయ్య యాదవ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు , గ్రామ కార్యదర్శి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉన్నత లక్ష్యం కోసం విద్యార్థులు నిరంతరము పాటుపడాలి



ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ మార్చ్ 1 :-( ప్రభాత సూర్య):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ పాఠశాల వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి ధర్మనాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల స్థాపితమై సుమారు 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్నదని పాఠశాలలో ఎందరో విద్యార్థులు చదివి ఉన్నత స్థానంలో స్థిరపడ్డారన్నారు ఈ పాఠశాలకు ఘన చరిత్ర గలదు ఈ పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును బాటలు వేయాలని,విద్య పేదరికం దూరం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని .బేబీ రాణి విద్యార్థులందరికీ సొంత ఖర్చుతో చక్కటి భోజనాన్ని అందించారు ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈరోజు పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్,అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, వినోద, కాంతయ్య, మీనా, జానయ్య, జంగయ్య, స్వామి, లక్ష్మయ్య, భవాని, శాంతాబాయి, సుప్రజ,రేణుక, తనూజ, ధనమ్మ,పేరయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ తప్పుడు విధానాలే అమెరికా సామ్రాజ్యవాదానికి దారులు వేస్తున్నాయి

**ఎస్ వీరయ్య, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు**




**భువనగిరి, ఫిబ్రవరి 28(ప్రభాత సూర్య ):** కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ చేస్తున్న తప్పుడు విధానాల వల్ల అమెరికా సామ్రాజ్యవాదం దేశం మీద మరింత పెరుగుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు అధ్యక్షతన జరిగిన వర్క్ షాప్ లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదాని అంబానీ లాంటి సంస్థలకు రాయితీలను కల్పిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను నిరుగార్చుతూ నిరుద్యోగాన్ని పెంచుతూ, రైతాంగాన్ని దివాలా తీస్తూ పరిపాలన సాగిస్తున్నాడని, అమెరికా భారతదేశం మీద అనేక విధాలుగా సుంకాల పేరుతో పన్నులు పెంచుతున్న కనీసం నోరు మెదపకుండా ఉన్నాడని, రష్యా నుండి చమురు కొనుగోలు చేయకూడదని ఆంక్షలు విధిస్తున్న మోడీ ప్రభుత్వం ఎలాంటి ఖండన ఇవ్వకపోవడం విడ్డూరమని వారు అన్నారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి, నిరుద్యోగం పెరిగింది, ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధానాలను తీసుకొచ్చి వ్యవసాయ కూలీల పొట్టగొట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని దీనికి తోడుగా గ్రామాలలో 125 రోజులు పని కల్పిస్తున్నామని తప్పుడు ప్రచారాలు చేసుకుంటుందని వారు అన్నారు. రానున్న కాలంలో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని, అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చి పేదవాడికి విద్యుత్ భారాన్ని మరింత పెంచే విధంగా మోడీ ప్రభుత్వ విధానం ఉందని, పేద మధ్యతరగతి ప్రజలకు ఇవ్వని రాయితీలు పెట్టుబడుదారులకు కాంట్రాక్టర్లకు ఇస్తున్నాడని వారు అన్నారు. గతంలో నల్ల చట్టాలను తీసుకురావడం రైతుల పోరాటంతో రైతాంగానికి మద్దతు ధరను ఇస్తామని చెప్పి నూతనంగా విత్తన చట్టాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాడని దీని ద్వారా వ్యవసాయ రంగం దివాళ తీసే అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు. కార్మికుల పొట్టకొట్టే లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గంపై మరింత పని ఒత్తిడిని పెంచాలని బిజెపి చూస్తుందని వారన్నారు. బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు చేసి అధికారంలోకి రావడం జరిగిందని ఇదే పనిని ఇతర రాష్ట్రాలలో చేయాలనే ప్రయత్నం బిజెపి చేస్తుందని సిబిఐ, ఈడిని తన గుప్పెట్లో ఉంచుకొని రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని తప్పుడు ఆర్థిక విధానాలు అనుసరిస్తూ మతోన్మాదాన్ని పెంచడం లాంటి పనులు బిజెపి చేస్తుందని వారు అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో కుల దురహంకారానికి బలైపోయిన రెండు నెలల పసికందు కుటుంబానికి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సహకారం చేయలేదని దోషులను శిక్షించలేదని వారు గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తొలగించిన ఇండ్లను వెంటనే నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే పత్తి కొనుగోలు చివరి దశ చేరుకున్న సీసీఐ కేంద్రాల్లో దళారుల వ్యాపారాలు అధికమయ్యాయి తప్ప రైతులకు జరిగిన లాభం ఏమీ లేదని కపాస్ యాప్ తీసుకువచ్చిన రైతులకు జరిగిన మేలు ఏమీ లేదని వారు అన్నారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు నిధులు కేటాయింపు విషయంలో అన్యాయం చేసిందని ప్రస్తుతం ప్రవేశపెట్టబోయే వార్షిక బడ్జెట్లో జిల్లా అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య బూరుగు కృష్ణారెడ్డి గుంటోజు శ్రీనివాసాచారి జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, మద్దెల రాజయ్య, ఎండి పాష, బొడ్డుపల్లి వెంకటేష్ ,గుండు వెంకటనర్సు, గంగదేవి సైదులు, మద్దేపూరం రాజు ,బోలగాని జయరాములు, ఎంఎ ఇక్బాల్, గడ్డం వెంకటేష్ రాగిరు కిష్టయ్య, బల్గూరి అంజయ్య, గోశిక కరుణాకర్, నాయకులు పల్లెర్ల అంజయ్య, ధూపటి వెంకటేష్, ర్యాఖల శ్రీశైలం, పోతరాజు జహంగీర్, లావుడియా రాజు, ఈర్లపల్లి ముత్యాలు, వడ్డేబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ జెండాను ఎగరేసిన యోధుడు కురుమిద్ద లింగయ్య

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని కోతులాపురం గ్రామంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు అమరజీవి కురుమిద్ద లింగయ్య 3 వర్ధంతి సభ పోరాట స్ఫూర్తి ని తలపించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లింగయ్య లాంటి నాయకులు చాలా అరుదుగా పుడతారని, ఆయన జీవితం మొత్తం పేదలు కార్మికులు రైతుల కోసం అంకితం చేశారని అన్యాయానికి ఎదురు నిలబడి చివరి శ్వాస వరకు పోరాడిన యోధుడు లింగయ్య అని అన్నారు. ప్రజా సమస్యలపై రాజీ పడని నాయకత్వమే లింగయ్య ప్రత్యేకత అని పేర్కొన్నారు. సిపిఐ సిద్ధాంతాల కోసం అనేక కష్టాలు భరించి కట్టుబడి ఉద్యమాల్లో ముందుండి పోరాటం నడిపిన నాయకుడని అన్నారు. నేటి రాజకీయాల్లో విలువలు క్షీణిస్తున్న వేళ లింగయ్య చూపిన మార్గం అందరికీ ఆదర్శమని లింగయ్య ఆశయాలను కొనసాగించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, కె శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య,కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు పొట్ట శంకరయ్య, సురవి నరసింహ, స్థానిక సర్పంచ్ కురుమిద్దె వినోద, మాజీ సర్పంచ్ పొట్ట సత్యం, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే తత్వంతోనే విజ్ఞాన వికాసం....




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** సైన్స్ డేను పురస్కరించుకొని సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి ఆధ్వర్యంలో ప్రభుత్వ సెకండరీ పాఠశాల మాదాపూర్‌లో సైన్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రావు వహించగా ముఖ్య అతిథిగా ఐసిఎఆర్–క్రిడా అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సైన్స్ రైటర్ డాక్టర్ స్నేహ వర్గీస్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సైన్స్ అవగాహన అవసరమని, ఆలోచనా శక్తిని పెంపొందించుకొని ప్రశ్నించడం అలవర్చుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తలు తమ మేధస్సుతో సైన్స్ ద్వారా అనేక పరికరాలను కనుగొన్నారని, సి వి రామన్, ఐన్‌స్టీన్, మేడం క్యూరీ వంటి మహానుభావుల కృషిని ఉదాహంణగా వివరించారు. న్యూట్రాన్లు, పరమాణువులు, రసాయనాలు తదితర అంశాలపై విద్యార్థులతో చర్చించారు. ఎస్వికె బాధ్యులు అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకొని చైతన్యవంతులు కావాలని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకొని వాస్తవాలను గ్రహించి మూఢనమ్మకాలను విడనాడాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి సంవత్సరం సైన్స్ డే, బాలోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని లైబ్రరీ అందరికీ అందుబాటులో ఉందని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శ్రీదర్ రెడ్డి, రోజా రాణి, మనోహర్, ఎస్వికె సిబ్బంది ప్రకాష్‌తో పాటు సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# దాచారం టు కనేకల్ మీదుగా నడుమనూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని నల్గొండ ఆర్టీసీ డిపో మేనేజర్ కు 6 గ్రామాల సర్పంచుల వినతి పత్రం అందించడం జరిగింది



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి మండలం (ఫిబ్రవరి 28) ప్రతినిధి :** నల్గొండ నుండి వయా కన్నెకల్ నిడమనూర్ కు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ డిపో మేనేజర్ నల్గొండ గారికి వినతి పత్రం అందిస్తున్న కన్నెకల్ సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్ గారకుంటపాలెం సర్పంచ్ కృపాకర్ గోపాలపురం సర్పంచ్ నాగరాజు , కేశవపురం సర్పంచ్ సరిత , ధర్మపురం సర్పంచ్ దశరథ, దాచారం సర్పంచ్ జానయ్య , గంటెకంప మనోజ్ కేశవాపురం సర్పంచ్ సరిత మాట్లాడుతూ గత కొంతకాలంగా బస్సు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని స్కూల్ విద్యార్థులకు కాలేజీ విద్యార్థులకు ముసలివారికి ఎంతో ఇబ్బందికరంగా ఉందని బస్సు సౌకర్యం లేక నానా తంటలు పడుతున్నారని వీలైనంత తొందరగా బస్సు సౌకర్యం కల్పించాలని నల్గొండ డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంటె పంగ మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# ఐకేపీ మార్కెట్ కేంద్రాల్లో పనిచేసిన మహిళలకు కమిషన్లు ఎప్పుడు



**మాడుగుల పల్లి మండలం ప్రభాత సూర్య (ఫిబ్రవరి 28) ప్రతినిధి:** జిల్లాలోని పలు మండలాల్లో ఐకేపీ మార్కెట్ కేంద్రాల్లో 2023--2024, 2024--2025 సంవత్సరాల్లో పనిచేసిన మహిళా కూలీలకు ఇప్పటివరకు కమిషన్లు అందకపోవడం పట్ల మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఐకేపీ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సంఘ బంధం సంఘాలకు చెందిన మహిళలు ప్రతిరోజూ ఉదయం 6 గంటలకే మార్కెట్‌కు వెళ్లి సాయంత్రం 7 గంటల వరకు కష్టపడి పనిచేసేవారని తెలిపారు. నెల రోజుల పాటు శ్రమించిన తర్వాతే కుటుంబ జీవనం సాగించగల పేద మహిళలకు రావాల్సిన కమిషన్ ఇప్పటివరకు చెల్లించకపోవడం అన్యాయమని వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పొదుపు లక్ష్యంగా మహిళా సంఘాల్లో పనిచేస్తూ, ప్రభుత్వానికి సహకరిస్తున్నామని, మార్కెట్లో వడ్లు కొనుగోలు ప్రక్రియలో మహిళా సంఘాలే కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ఉపాధి కల్పిస్తున్నామని చెప్పినా, వారికి రావాల్సిన పారితోషికం ఇవ్వడంలో ఆలస్యం జరుగుతోందని ఆరోపించారు. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామానికి చెందిన మాజీ సంఘ బంధం అధ్యక్షురాలు కొండ ఎల్లమ్మ మాట్లాడుతూ, మేము మార్కెట్ కమిటీలో బాధ్యతలు నిర్వర్తించి మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు కమిషన్ అందలేదు. మార్కెట్లో పని చేయడానికి ఇంటి ఖర్చుల కోసం అప్పులు తీసుకుని వెళ్లాం. అధికారులు పలుమార్లు కలిసినా ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా మా కమిషన్లు మాకు ఇవ్వాలి అని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఐకేపీ మార్కెట్ కేంద్రాల్లో పనిచేసిన మహిళలకు రావాల్సిన కమిషన్లు వెంటనే చెల్లించాలని ఐకేపీ మహిళా మార్కెట్ కమిటీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు ఎమ్మెల్యే బిబత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ, మార్చ్ 1:-( ప్రభాత సూర్య):** జాతీయ సైన్స్ దినోత్సవంసందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ డౌహిల్ స్కూల్ సైన్స్ ఫెయిర్ లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ , మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ , కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలను, పరిశోధనలను చూసి ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న తన ప్రసిద్ధ పరిశోధన రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు గుర్తుగా ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫేర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మానవాళి అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి విద్యార్థులు తమ పరిశోధనల ద్వారా పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, స్కూల్స్ ప్రిన్సిపల్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలకు వీల్ చైర్ అందజేసిన మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా : సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలకు వీల్ చైర్ పంపిణీ చేసిన మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక వైద్యశాలకు వచ్చే వృద్ధుల లోపలికి వెళ్ళటానికి ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకొని నావంతు సహాయంగా వీల్ చైర్ అందజేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలకు నా వంతు సేవ చేయడానికి సిద్ధంగా ఉంటాను అని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ రవీనా వైద్యశాల సిబ్బంది, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, బొంగు ముఖేష్, ఎండి యూసుప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లీలావతి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అదేవిధంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి, ధనమ్మ ,అనిత, సబిత, ఘని పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రి స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం...



**వలిగొండ, ఫిబ్రవరి 28(ప్రభాత సూర్య):** వలిగొండ పట్టణంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శనివారం సెల్ఫ్ గవర్నమెంట్ డే జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల వేషధారణలో వచ్చి తమ బాధ్యతను నిర్వర్తించారు. దానిలో భాగంగానే ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి వేషధారణలో పదవ తరగతి విద్యార్థులు గూడూరు సాత్విక్ రెడ్డి, హుజ్జైర్ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ వేషధారణలో అక్షయ, జెడ్పీ చైర్మన్ ఉషశ్రీ,కలెక్టర్ గా ఝాన్సీ ఎంఈఓ గా శరణ్య, ఎంపీడీవో గా అక్షిత, గవర్నర్ గా హర్షశ్రీ సర్పంచ్ గా తులసీరామ్ హోమ్ మినిస్టర్ గా సాయి నిహాల్ డీఈవోగా సాయి సంజన తమ విధులను నిర్వర్తించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ అనురాధ పిల్లలకు సూచనలు ఇస్తూ క్రమశిక్షణతో మెలిగే ప్రతి విద్యార్థి జీవితంలో అత్యున్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మునుగోడులో ఇంటిగ్రేడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ



**మునుగోడు, ఫిబ్రవరి 28(ప్రభాత సూర్య):** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నిర్మించనున్న ఇంటిగ్రేట్ స్కూల్ భూమి పూజ కార్యక్రమం మార్చి 1న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు పిలుపునిచ్చారు.

# విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీయాలి.... ● ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ బి. శిరీష







**చౌటుప్పల్,ఫిబ్రవరి 28, ప్రభాత సూర్య :** విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్ పై ఆసక్తి పెంచుకొని సృజనాత్మకతతో కొత్త ఆవిష్కరణలు చేస్తూ క్రమశిక్షణతో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంజేపీటీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ బి.శిరీష అన్నారు.శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ బి శిరీష ఉపాధ్యాయులతో కలిసి భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... సర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న "రామన్ ఎఫెక్ట్ "ను ప్రపంచానికి చాటి చెప్పారని విద్యార్థులకు తెలిపారు. ఈ చారిత్రాత్మక ఆవిష్కరణే ఆయనకు 1930లో నోబెల్ బహుమతిని తెచ్చిపెట్టిందన్నారు. పాఠ్యాంశాలను నిజజీవితంతో ముడిపెట్టి పరిశోధనాత్మకంగా చదవడం,నిత్య జీవితంలో జరిగే అంశాలను ప్రశ్నించడం ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని తెలిపారు. విద్యార్థి దశలోనే మెదడుకు పదును పెట్టి జ్ఞానాన్ని పెంచుకున్న వారే అబ్దుల్ కలాం వంటి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్ వంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసి ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనశాలను సందర్శించి వారిని అభినందించారు. విద్యార్థులు తయారుచేసిన "రోబో" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

**చౌటుప్పల్.ఫిబ్రవరి 28. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం,తూర్పు గూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ పరమేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి స్వ అనుభవాన్ని పొందారు. స్వపరి పాలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా వర్షిత్, మండల విద్యాశాఖ అధికారిగా సాయి శంకర్, పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలుగా లక్ష్మి, ఉపాధ్యాయులుగా విష్ణు ప్రియ, పూజ, శ్రీలక్ష్మి, హేమంత్ కుమార్ లు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు మెంబర్స్ ఎం.రవి,గుండు శ్రీశైలం, ఏ.ఏ.పీ.సి చైర్మన్ పిట్టల సంతోష్ లు విచ్చేసి చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ... జాతీయ విజ్ఞాన దినోత్సవం ,స్థానిక స్వపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు భవిష్యత్తులో నూతన పరిశోధనలను కనిపెట్టి సి.వి రామన్ లాగా గొప్ప పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. సైన్స్ అనేది మానవ మనుగడకు మూలాధారమని దానిని బాగా నేర్చుకుని గొప్ప వ్యక్తులై పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని విద్యార్థులను అభినందించారు.స్థానిక స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశం , ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, ఏ.ఏ.పీ.సీ చైర్మన్ పిట్టల సంతోష్, వార్డ్ మెంబర్స్ ఎం రవి, గుండు శ్రీశైలం, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# విష్ణు ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి28:** మెదక్ జిల్లా నర్సాపూర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న విష్ణు ఉన్నత పాఠశాల లో జాతీయ విజ్ఞాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రముఖ భౌతిక శాస్త్ర వేత్త చంద్రశేఖర వేంకట రామన్ ' రామన్ ఎఫెక్ట్ ను' కనిపెట్టి పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన దినం ఫిబ్రవరి 28వ తేదీ. ఈ రోజున దేశ వ్యాప్తంగా విజ్ఞాన దినోత్సవం జరుపుకుంటారు. అందులో భాగంగానే విష్ణు ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలను సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో చేసి విద్యార్థులు ప్రదర్శించారు. ముందుగా సైన్స్ పట్ల అవగాహన కలిగించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, పాటలు, ఉపన్యాసాలు మొ,, కార్యక్రమాలు విద్యార్థుల చేత నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి ఉప ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ , సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రసంగించారు. సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.



## గట్టుప్పల రెవెన్యూ కార్యాలయం ముట్టడి - అవినీతి అధికారుల గుండెల్లో గుబులు

**గట్టుపల్ ప్రభాత సూర్య ఫిబ్రవరి 28:**గట్టుప్పల మండల రెవెన్యూ అధికారుల అక్రమ సంపాదన, అవినీతి అరాచకాలపై భారతీయ జనతా పార్టీ సమరశంఖం పూరించింది. గత వారం రోజులుగా రెవెన్యూ శాఖలో జరుగుతున్న అవకతవకలపై బిజెపి మండల అధ్యక్షులు రావుల యల్లప్ప ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. నిజమైన రైతులకు అన్యాయం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై యల్లప్ప నిప్పులు చెరిగారు. "రైతు కంట కన్నీరు పెట్టిస్తున్న అవినీతి తిమింగలాలను వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని హెచ్చరించారు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, మండల ప్రధాన కార్యదర్శులు నాగుల గాని శ్రీనివాసులు, ఇడం రాజు, కార్యదర్శి మాదగాని బిక్షం, శక్తి కేంద్ర ఇంచార్జ్ నర్రా శీను, బూత్ అధ్యక్షులు బావాండ్ల యాదయ్య ,భారత నాగరాజు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పగిళ్ల శ్రీను, కుండే శ్రీశైలం, యువ నాయకులు ఎంగిలి ప్రవీణ్ మరియు గుర్రం ప్రదీప్ , గుర్రం సురేష్, కుండే రాజు తదితరులు పాల్గొన్నారు





## ఎలిమినేటి మణిత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మారగోని శ్రీనివాస్ గౌడ్

**వలిగొండ ఫిబ్రవరి 28(ప్రభాత సూర్య):** వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ఏజేఅర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి లలితల చిన్న కుమారుడు ఎలిమినేటి మణిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా వలిగొండ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలిమినేటి మణిత్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆశీర్వదించారు.



# చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించాలి

### ఆసక్తి చూపుతున్న రంగాలలో వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

### పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 28 (ప్రభాత సూర్య) :** చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వెలిగితే అద్భుతాలు సృష్టిస్తారని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. పాపిరెడ్డి నగర్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రెయిన్బో హై స్కూల్ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రజ్ఞా హై స్కూల్ కరస్పాండెంట్ అశోక్ ప్రీతంల ఆహ్వానం మేరకు మెగా రోబోఫెస్ట్ అండ్ సైన్స్ మేళా కార్యక్రమానికి పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించడం వలన పిల్లలు ఎంతో చురుకుగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో వారికంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల రామకృష్ణారెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, బివికే శ్రీకాంత్, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిల్పారామం లో ఖాదీ మేళ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు...



**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో ఖాదీ మేళ 2026 సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం మరియు ఆంధ్రనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి పూర్ణిమ తన ప్రదర్శనలో "ఆవిర్భావ – ది మానిఫెస్టాటిన్ అఫ్ ఎల్లమ్మ " అంశాన్ని ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి రేఖ గరిష్యకృతి శిష్య బృందం ఆంధ్ర నాట్య ప్రదర్శనలో కుంభహారతి, అలరింపు, వినాయక కౌతం, శాంతి సహిత, నృత్యతి నృత్యతి, సామగాన ప్రియే,మంగళాలయ, తిల్లాన అంశాలను యాష్మిత, మోక్షిత, సాన్విక, శోభా, సాయి అనన్య రెడ్డి, రాధాకృష్ణ, సమంత, ప్రణతి, షణ్ముఖ, ఉజ్వల, సాన్విక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న 2900 మంది.....



**చందానగర్ ప్రభాత సూర్య :** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం హుడా కాలనీ లో నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 173 పూర్తి చేసుకుంది. 173వ శనివారం అన్మదాన కార్యక్రమంలో సుమారు 2900 వేల మంది పాల్గొన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా సైన్స్ డే...

మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని సంతోష్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం సర్ సి.వి. రామన్ ఆవిష్కరణకు గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చైర్మన్ ఎస్. సంతోష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్. జనకమ్మ రెడ్డి విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులను తిలకించారు. విద్యార్థులు తమ నమూనాల పనితీరును వివరించిన తీరును ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆసక్తిగా వీక్షించి వారిని అభినందించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకుని, భవిష్యత్తులో మరిన్ని అద్భుత ఆవిష్కరణలతో పాఠశాలకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## మార్చి 2న తెలంగాణకు వస్తున్న రాహుల్ గాంధీ బీసీల సమస్యలు పరిష్కరించాలి

### బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

మిర్యాలగూడ , ఫిబ్రవరి 28:-( ప్రభాత సూర్య) వికారాబాద్ లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ జిల్లాల అధ్యక్షుల ముగింపు సమావేశానికి మార్చి 2న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వస్తున్న సందర్భంగా బీసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయమని చెప్పి జనాభాలో ఎవరు ఎంత శాతం మంది ఉన్నారో వారికి అంత శాతం పదవులు న్యాయం తగ్గాలని రాజ్యాంగం చేతపూని దేశమంతా తిరుగుతుంటే దానికి భిన్నంగా తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి అన్ని పదవులు కట్టబెడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి బీసీలను నిర్లక్ష్యం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఖాళీ అయ్యే రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి బీసీలకు ఇవ్వాలని, భర్తీ చేసే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం ప్రాధాన్యత గల పదవులు ఇవ్వాలని రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు యర్రబెల్లి దుర్గయ్య దోనేటి శేఖర్ మల్లికంటి వెంకటయ్య పాల్గొన్నారు

## మెగా వైద్య శిబిరం మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను ప్రారంభించిన కమిషనర్ సృజన...



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరినగర్ కాలనీ లో దివ్య శ్రీ శక్తి అపార్టుమెంట్స్ లో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ మరియు నారెడకో తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్ , మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పీ ఏ సీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ మరియు నారెడకో తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం చాలా అభినదనియం అని, ఇక్కడి పరిసర ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని రోజువారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిని నివారించేందుకు గత ఆరు నెలలుగా నిరంతరంగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తించి, చికిత్స చేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయి అని, కావున ప్రతి ఒక్కరు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించుకోవాలని, ఎటువంటి లక్షణాలు లేనప్పుడే క్యాన్సర్ కణాలను లేదా ముందుగా క్యాన్సర్‌గా మారే అవకాశం ఉన్న కణజాలాన్ని (ప్రీ–కాన్సర్ ) ముందుగానే గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు సహాయపడతాయి. ఇది వ్యాధి ప్రారంభ దశలోనే చికిత్సను సులభతరం చేసిప్రాణాపాయాన్ని తగ్గిస్తుంది తెలియజేశారు . రొమ్ము (మామోగ్రఫీ)గర్భాశయ (పాప్ స్మెర్)పెద్దప్రేగు (కొలనోస్కోపీ) క్యాన్సర్లకు ఇవి బాగా ఉపయోగపడతాయి అని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రిమింగ్ పరీక్షలు చేసుకోవాలని ఎంతో ఉపయోగపడుతుంది అని, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియజేశారు . ఉచిత మెగా వైద్య శిబిరం లో భాగంగా .జనరల్ మెడిసిన్ సంబంధించిన వైద్యులు ,స్త్రీల వైద్యులు , చిన్న పిల్లల వైద్యులు,ఎముకలకు సంబంధించిన వైద్యులు, చర్మ వైద్యులు, నేత్ర వైద్యులు, న్యూ రాలజిస్ట్,ఈ ఎన్ టీ , వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరిక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా అందించడం అభినందనీయం అని,పీ ఏ సీ చైర్మన్ గాంధీ డాక్టర్లను శాలువతో సన్మానించడం జరిగినది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్,గైనకలజీ,ఆర్థో,ఈసీజీ , ఈ ఎన్ టీ దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్సరే అర్హులైన వారికి ఉచిత కళ్ళజోడులు, ఉచిత మందులు పంపిణీ వంటి మొదలగు సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగినది అని ,పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం చాలా అభినందనియమని ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం చాల గొప్ప విషయం అని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని వారు కొనియాడారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియశారు .మానవతా దృక్పతం తో ఉచితంగా మందులు పంపిణి చేసి పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం ప్రభుత్వ లక్ష్యం అని ,ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యము పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పీ ఏ సీ చైర్మన్ తెలియజేసారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది. ప్రతి ఒక్కరు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అంతే కాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

ఈకార్యక్రమంలో నారెడకో తెలంగాణ ప్రెసిడెంట్ మేకా విజయ్ సాయి, ట్రెజరర్ వెంకటేశ్వర రావు, ఠాగూర్, నారెడకో వెస్ట్ జోన్ జనరల్ సెక్రటరీ కేవ్ ప్రసాద్ రావు మరియు అపార్ట్మెంట్ వాసులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన మండల విద్యాధికారిణి శారద బాధ్యత ల స్వీకరణ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన టి ఎస్ యుటిఎఫ్



**మర్రిగూడ ఫిబ్రవరి 28 ప్రభాత సూర్య:** శివన్న గూడ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి. శారద మర్రి గూడ మండల విద్యాధికారి గా స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం లో పూర్తి అదనపు బాధ్యత లు స్వీకరించిన సందర్భంగా టి ఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య గారి ఆధ్వర్యంలో టి ఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల ఉపాధ్యక్షులు ఎస్.వెంకట్ కుమార్, మండల కమిటీ సభ్యులు ఈ.హనుమంతు,పి. అనురాధ, కె. శ్రీనయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎ. మాలతి, జయప్రద, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఐ. నాగయ్య, లచ్చిరామ్ తదితరులు శుభా కాంక్షలు తెలిపిన వారి లో ఉన్నారు.

## చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికే విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు

### ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 28 (ప్రభాత సూర్య) :** చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి విద్య,వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి అన్నారు. శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి శుభోదయం కాలనీలోని ఎస్ ఆర్ డి జి స్కూల్లో జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనకు ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి మాట్లాడుతూ చిన్నారులు చిన్నతనం నుండి ఆసక్తి చూపుతున్న రంగాలలో వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ డి జి స్కూల్ ప్రిన్సిపల్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా కోళ్ల ఫామ్ నిర్మాణం





**మర్రిగూడ ఫిబ్రవరి 28 ప్రభాత సూర్య:** శిదామెర భీమనపల్లీ గ్రామ రెవెన్యూ నెంబర్ 581 లో అక్రమ కోళ్ల ఫారం షెడ్డు నిర్మాణం చేపడుతుండడంతో గతంలో ఎంపీడీవో, షెడ్డు నిర్మాణం చేపడుతుండడంతో గతంలో ఎంపీడీవో, ఎంపీఓ, ఎంపీఓ మరియు పలు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాలకు నోటీసు ఇవ్వడం జరిగింది అయినా కూడా పనులు ఆపకుండా చేస్తూనే ఉన్నారఅక్రమ కోళ్ల ఫారం యజమాని దౌర్జన్యం

- అనుమతులు లేకుండానే కోళ్ల ఫారం నిర్మాణం
- నిర్మించిన కోళ్ల ఫామ్ లో కోళ్ల పెంపకం
- ఎలాంటి పనులు కొనసాగించవద్దు అని గ్రామపంచాయతీ కార్యాలయం నోటీసులు
- నిర్మాణ అనుమతుల కోసం ఇచ్చిన ఎన్వోసీ రద్దు చేయాలని గ్రామ సభ తీర్మానం
- అక్రమ నిర్మాణాలను తొలగించాలని, యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల ఆందోళన
- ఇతర రాష్ట్రాల నుండి లేబర్ ను తీసుకొచ్చి అక్రమ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు



## మాదాపూర్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు...

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే మాదాపూర్ పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆసుపత్రి వారి సౌజన్యంతో సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ నవీన్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని సిబ్బందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ శిబిరంలో భాగంగా సిబ్బందికి రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, షుగర్, రక్తపోటు, కిడ్నీ పనితీరును తెలిపే క్రియాటినిన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం కిడ్నీ సంబంధిత వ్యాధుల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తంలో క్రియాటినిన్, సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించారు. కిడ్నీల ఆరోగ్యానికి ప్రతిరోజూ తగినంత నీరు త్రాగాలని, ఆహారంలో ఉప్పు వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని సూచించారు. ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు నియంత్రించుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను దూరం పెట్టవచ్చని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

## ఘనంగా సైన్స్ డే...








**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి లోని గుల్మోహర్ పార్క్ కాలనీ రావూస్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ పొల్సాని ప్రభాకరరావు ప్రతి సంవత్సరం సైన్స్ ఫెయిర్ నిర్వహణకు విశేషంగా సహకరిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ ఆలోచన, సాంకేతిక నైపుణ్యం మరియు సామాజిక బాధ్యతను ప్రతిబింబించే విధంగా ప్రాజెక్టులను రూపొందించారు. సుమారు 100 ప్రాజెక్టు లతో భారీగా ఈ ప్రదర్శన జరిగింది. విద్యార్థుల ప్రతిభను యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు. ప్రదర్శించిన ప్రాజెక్టులలో అంధులకు సహాయపడే స్మార్ట్ బ్లైండ్ స్టిక్, అరడునో ఉనో ఆధారంగా రూపొందించిన రోబోటిక్ ఆర్మ్, అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోరేందుకు ఉపయోగపడే స్మార్ట్ ఎమర్జెన్సీ ఎస్ ఓ ఎస్ అలారం పరికరం, అలాగే రక్తగ్రూప్ నిర్ధారణ ప్రాజెక్ట్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

## టైలర్స్ డే ...దర్జీ ఆవేదన...





**ఆలేరు ఫిబ్రవరి 28 ప్రభాత సూర్య.:** మనిషి అనుగుణంగా.. అందంగా బట్టలు కుట్టి.. మనిషిని దర్జాగా నిలబెట్టిన దర్జీ వృత్తి.. కత్తెరతో కనువిందుగా కత్తిరించి సూదితో సుందరంగా బట్టలు కుట్టి టైలర్ వృత్తికి వన్నె తెచ్చి కాలరేగిసి బ్రతికిన దర్జీ వృత్తి. రెడీమేడ్ మాయాజాలంలో కుట్టు మిషన్ చక్రం చక్రబంధంలో చిక్కి రంగు రంగుల దారాల రంగు వెలిసి..పూట గడవడమే కష్టంగా మారి.. అష్ట కష్టాలు పడుతున్న దర్జీ వృత్తి. చికటిలో చిరు దీపంలో అమావాస్యలో వెన్నెలలా రేపటి చిగురసాల ఆశాజీవై నిత్యం మిషిని చప్పుడే గుండె చప్పుడై జీవిస్తున్న దర్జీ వృత్తి అజరామరం ..

టైలర్స్ డే శుభాకాంక్షలు తో– ఇండిపెండెంట్ జర్నలిస్ట్ గుండు మధుసూదన్.

### మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపిన

# హుస్నాబాద్ నియోజకవర్గ ఉద్యమకారులు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సూర్య):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శనివారం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను గుర్తించి త్వరలో సబ్ కమిటీ వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన చేయడం పట్ల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను గుర్తించే సబ్ కమిటీ కాలయాపన చేయకుండా రెండు నెలలు లోపే రిపోర్ట్ ఇవ్వాలని ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఉద్యమకారులకు కావలసిన డిమాండ్స్ ను పత్రిక ప్రకటనలో తెలిపారు. జిల్లా హెడ్ క్వార్టర్ లో 250 గజాల ఇంటి స్థలం, ఇల్లు నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు, ప్రతి ఉద్యమకారునికి 25 వేలు పెన్షన్, విద్యార్థి ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగులలో ఐదు శాతం రిజర్వేషన్, హుస్నాబాద్ లో ఉద్యమకారులను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించాలి. ఉద్యమకారులకు బస్సు, రైలు సౌకర్యం ఉచితంగా కల్పించాలని, ఒక హెల్త్ కార్డు ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారుల కోసం హైదరాబాదులో ఉద్యమకారుల భవనం నాలుగు ఎకరాల స్థలం కేటాయించాలని, ఉద్యమంలో ఉన్న ఎఫ్ ఐ ఆర్, జైలుకు వెళ్లిన ఉద్యమకారులతో పాటు బైండోవారిలో ఉన్న ఉద్యమకారులను కూడా గుర్తించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అంకుషావలి, పట్టణ అధ్యక్షులు ఐలేని సంజీవరెడ్డి, సైదాపూర్ మండల కన్వీనర్ వస్తాదుల సదానందం, శ్రీరామ్ శెట్టి శ్రీనివాస్, గడ్డం స్వామి, వాల్వోజు జగదీశ్వర చారి, గంగం శ్రావణ్ కుమార్, రోడ్ల భాగ్య, వేలూరు స్వాతి, గుంటుపల్లి లక్ష్మి నియోజకవర్గ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెంలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ





**చత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి...**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

**బిజెపి రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి**

**మాజీ ఎంపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్**

**చౌటుప్పల్, ఫిబ్రవరి 28. ప్రభాత సూర్య :** చత్రపతి శివాజీ దేశభక్తిని, త్యాగనిరతిని యువత ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అన్నారు. శనివారం చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ లతో కలిసి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ధైర్య సాహసాలకు మారుపేరైన చత్రపతి శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో యువత కీలకపాత్ర పోషించాలన్నారు. ప్రతి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, పరాక్రమం, దేశభక్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. దేశ రక్షణ, సంస్కృతి పరిరక్షణలో శివాజీ చూపిన నాయకత్వ లక్షణాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. చత్రపతి శివాజీ చూపిన తెగువ, ధైర్యం, పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. యువత త్యాగస్ఫూర్తి, క్రమశిక్షణతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని రామచందర్ రావు పిలుపు నిచ్చారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బారీ ర్యాలీలో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ ,రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్, ఉప సర్పంచ్ జెల్లా పవన్ కుమార్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కైరం కొండ అశోక్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, కౌన్సిలర్లు ఆలే శ్రీలత చిరంజీవి, బుడ్డా సురేష్, పోలేపల్లి లక్ష్మి, మండల పార్టీ ఉపాధ్యక్షులు యాస అశోక్ రెడ్డి, బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు, గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సౌమ్య కుటుంబానికి విశ్రాంత ఉద్యోగుల బాసట

### ఒకరోజు పెన్షన్ మొత్తం 2.80 లక్షలు సేకరణ

### మంత్రి జూపల్లి చేతుల మీదుగా కుటుంబానికి అందచేత

హైదరాబాద్:విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అండగా నిలిచింది. అసోసియేషన్ సభ్యులు తమ ఒక రోజు పెన్షన్ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు రూ.2.80 లక్షల చెక్కును ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సౌమ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్టకాలంలో ఉన్న ఒక సహోద్యోగి కుటుంబానికి విశ్రాంత ఉద్యోగులు తమ పెద్ద మనసుతో అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. అంకితభావంతో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం ఇప్పటికే రూ. కోటి ఆర్థిక సాయంతో పాటు, ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందని గుర్తుచేశారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఎక్సైజ్ సిబ్బంది కృషిని ప్రభుత్వం గుర్తిస్తుందని, వారికి అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీల ప్రక్రియకు మోక్షం లభించనుందని మంత్రి జూపల్లి వెల్లడించారు. వారం రోజుల్లోగా సుమారు 2,500 మంది కానిస్టేబుళ్ల బదిలీలను పూర్తి చేస్తామని, అనంతరం ఇతర హోదాల్లోని అధికారుల బదిలీలను దశలవారీగా చేపడతామని వివరించారు.నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో చిన్నారి మృతి చెందడం పట్ల మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని, మిగిలిన వారి కోసం గాలిస్తున్నారని తెలిపారు. తెలంగాణను దేశీ, విదేశీ పర్యాటకులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నూతన పర్యాటక విధానం ద్వారా వాటర్ స్పోర్ట్స్, ఎకో, వెల్నెస్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.

## వరంగల్ ఆస్పత్రి నిర్మాణంలో నిర్లక్ష్యం

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్



హైదరాబాద్: వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనుల్లో జాప్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ప్రజారోగ్యంపై ఎందుకంత నిర్లక్ష్య ధోరణి అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 2021 జూన్ 21వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌లో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. 24 అంతస్తులతో రెండు వేలకు పైగా పడకల సామర్థ్యంతో పలు జిల్లాల ప్రజలకు సేవలు అందించేలా ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రూపకల్పన చేశామని తెలిపారు. రెండేళ్లలో 75 శాతం నిర్మాణ పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. 2023 వరకు కూడా ఈ ప్రాజెక్టు వేగంగా సాగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పనులు నెమ్మదించాయని చెప్పారు. కావాలనే ఈ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.